క్లుప్తంగా

విద్యార్థులకు క్రీడా పోటీలు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో సీఐ వీరబాబు, ఎస్సై కిషోర్‌బాబు తదితరులు

అమలాపురం టౌన్: జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక శ్రీరవి తేజ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శనివారం క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలకు పట్టణ సీఐ పి.వీరబాబు, ఎస్సై కిషోర్‌బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సంప్రదాయ ఆటలతోనే పోటీలు నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జీవీకే నాగేశ్వర రావు, ప్రిన్సిపాల్ కె.దొరబాబు, నెహ్రూ యువ కేంద్రం వలంటీర్లు, అధ్యాపకుల పాల్గొన్నారు.

ఓహెచ్‌ఆర్ ట్యాంక్, గోకులం ప్రారంభం

అల్లవరం: కోడూరుపాడు పంచాయతీ పరిధిలోని మాకే వారిపేటలో సీఎస్‌ఆర్ నిధులు రూ.32 లక్షలతో నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శనివారం ప్రారంభించారు. పాటివారిపాలెంలో ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.2.40 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డుని ప్రారంభించి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, సర్పంచ్ నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు, టీడీపీ నాయకుడు గుబ్బల చినబాబు, ఎంపీడీఓ కృష్ణ మోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్వామి, ఏపీఓ శ్రీనుబాబు, కార్యదర్శి చిక్కం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లాల్‌బహుదూర్‌శాస్త్రి వర్ధంతి



లాల్‌బహుదూర్ శాస్త్రి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్‌ఏఓ మునిస్వామి తదితరులు

యానాం: స్వర్గీయ మాజీ ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రి వర్ధంతిని శనివారం సమాచారశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీరోడ్డులో ఆయన విగ్రహానికి పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పీ రాజశేఖరన్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్ముని తర్వాత అంతటి మంచి ఆదర్శ గుణాలున్న లాల్‌బహదూర్ శాస్త్రి మరణించే సమయానికి సొంత ఇల్లు కూడా లేని నిరాడంబర జీవితాన్ని గడిపారని ఆయన సేవామయ జీవితం స్ఫూర్తిదాకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ షణ్ముగం, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బండారులంకలో ఇరు వర్గాల వివాదం

అమలాపురం రూరల్: బండారులంకలో శనివారం ఇరువర్గాల మధ్య వివాదం నెలకొంది. ఒక బస్సులో ఉన్న ఒక వర్గం ప్రజలకు వేరే వర్గం వారు తమ మత గ్రంథాలను పంపిణీ చేశారు. తమ దేవుడిని నమ్ముకోవాలని కోరారు. దీన్ని బస్సులోని కొందరు వ్యతిరేకించారు. ఈ వివాదం పెరిగి బండారులంకలోని ఒక వర్గం ప్రజలు తిరగబడ్డారు. సంక్రాంతి ఉత్సవాల సమయంలో అన్యమత ప్రచారం ఏమిటని ప్రశ్నించారు. దీంతో ఆ రోడ్డుపై అమలాపురం నుంచి గంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్, ఎస్సై శేఖర్‌బాబు అక్కడకు వచ్చి గొడవకు కారణమైన వారితో క్షమాపణలు చెప్పించారు. దీంతో వివాదం సద్దు మణిగింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ రాష్ట్ర నాయకుడు శిరంగు నాయుడు, నగర్ బజరంగ్ దళ్ ప్రముఖ ఉటూకూరి సాంబయ్య, బళ్ల సాయికృష్ణ, చింతా హేమంత్, బండి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

ముమ్మిడివరం: కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. మండలంలోని అయినాపురం, చినకొత్తలంక గ్రామాలలో ఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మించిన రోడ్లు, గోకులం షెడ్లను శనివారం ఆయన ప్రారంభించారు. చిన కొత్తలంకలో రూ.10.04లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డు, రెండు గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. అయినాపురంలో సాలిపేట బొర్రా గట్టు, మోకా వారిపేట వీధుల చెరువులలో రూ.30.06 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలా గంగాభవానీ, ఎంపీడీఓ టి.వెంకటాచార్య, పంచాయతీ రాజ్ డీఈఈ పి.విజయశ్రీనివాస్, గుత్తుల సాయి, చెల్లి అశోక్,తాడి నరసింహరావు, గొలకోటి దొరబాబు తదితరులుపాల్గొన్నారు.

గోకులాలు, సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినీ గోకులాల షెడ్లు, సీసీ రోడ్లను స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, అరిగెల నానాజీ, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, చీకట్ల ఏసుబాబు, నల్లా సత్యనారాయణ, సలాది నాగరాజు, మద్దింశెట్టి సురేష్, మంచెం బాలకృష్ణ, గొలకోటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పందెం కోడి రెడీ

- సిద్ధమైన బరులు
- ఏర్పాట్లలో నిమగ్నమైన నిర్వాహకులు
- పోలీసుల హెచ్చరికలు బేఖాతరు

ముమ్మిడివరం: సంక్రాంతి పేరు చెప్పగానే ముందుగా గుర్తుకొచ్చేది కోడిపందేలే.. కోనసీమ కోడిపందేలకు పెట్టింది పేరు. నియోజకవర్గంలో జరిగే పందేలకు ఒక ప్రత్యేకత ఉంది. సంక్రాంతి సీజన్ ప్రారంభమైంది మొదలు పోలీసులు ఎంత హడావుడి చేసినా పందాల జోరు ఏమాత్రం తగ్గదు. పోలీసులు ఒక పక్క హెచ్చరికలు జారీ చేసినా గత పది రోజులుగా నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమొదు చేసినా నిర్వాహకులు మాత్రం తమ పనిలో నిమగ్నమై ఉన్నారు. పందేలకు కోళ్లను రెడీ చేశారు. గత ఏడాది కన్నా రెట్టింపుగా పందేలు జరిగే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ముమ్మిడివరం మండలంలోని రాజుపాలెం, పల్లిపాలెం, అయినాపురం, కొత్తలంక, సలాదివారిపాలెం, అన్నంపల్లి, ఐ.పోలవరం మండలంలో ఎదుర్లంక, కొమరగిరి, మురమళ్ల, కేశనకుర్రు, ఐ.పోలవరం గ్రామాలు, కాట్రేనికోన మండలం చెయ్యేరు, పల్లంకుర్రు, తాళ్లరేవు మండలాల్లో మడఅడవుల్లో పలు లంక గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా పందేలు జరగనున్నాయి.

కోట్లలో చేతులు మారనున్న డబ్బులు

పండగ మూడు రోజుల్లో నియోజకవర్గంలో సుమారు రూ.10కోట్ల వరకు చేతులు మారతాయి. పండగ మూడు రోజులు ఎక్కడెక్కడో ఉన్న వారంతా కోడిపందేలు చూసేందుకు స్వగ్రామానికి తరలి వస్తారు. కోడి పందేలపై ఎన్ని ఆంక్షలు ఉన్నా సంప్రదాయ క్రీడలుగా కోడి పందేలను నిర్వహిస్తారు. అధికారులు కూడా కాస్త వెసులుబాటు కల్పిస్తారనే అనుకోవాలి. ఈమూడు రోజుల్లో క్రమం తప్పకుండా ఏటా భారీ టెంట్లు వేసి మరీ బాహాటంగా కోడి పందాలు నిర్వహిస్తుంటారు. దీనికితోడు అదనపు హంగులుగా పేకాట, గుండాటలు, మద్యం అమ్మకాలు కూడా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో జరిగే కోడి పందాలు తిలకించేందుకు జిల్లా నలు మూలల నుంచే కాకుండా హైదరాబాద్ నుంచి కూడా ప్రత్యేక వాహనాలలో వచ్చి పందెంరాయుళ్ల రూ.లక్షల్లో పందాలు కాస్తారు.





మురమళ్లలో క్రికెట్ స్టేడియాన్ని తలపించే రీతితో కోడి పందేల బరులు (అంతర చిత్రం) కాలు దువ్వుతున్న కోడిపుంజులు

అగ్నికుల క్షత్రియ సంఘం అమలాపురం అధ్యక్షుడిగా రాజు

అమలాపురం రూరల్: కోనసీమ అగ్నికుల క్షత్రియ సంఘం గౌరవ అధ్యక్షుడు కర్రి స్వామినాథ్ ఆదేశాల మేరకు అమలాపురం టౌన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్టు కోనసీమ అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు తారాడి శివ శనివారం తెలిపారు. అమలాపురం టౌన్ అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షుడిగా పొన్నాల రాజు, గౌరవ సలహాదారులుగా పాలేపు చిన్న గంగరాజు, పాలేపు రాముడు, కోపనాతి శ్రీను, కార్యదర్శిగా కోపనాతి భీమరాజు, కో కన్వీనర్‌గా మల్లాడి సత్తిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ సంగని బాలు ఎన్నికయ్యారన్నారు. ఉపాధ్యక్షుడిగా అంగాని యువరాజ్, ట్రెజరర్‌గా పట్టా వీరకృష్ణ, సహాయ కార్యదర్శిగా మల్లాడి శివశంకర్, డైరెక్టర్లగా మల్లాడి దుర్గారావు, అంగాని అజయ్, మల్లాడి రమేష్ ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా జిల్లా కన్వీనర్ కె.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి శేర్ ప్రసాద్, అమలాపురం నియోజక వర్గం గౌరవ సలహాదారులు ధర్మాడి ఏడుకొండల నూతన కమిటీని అభినందించారు.

ప్రజాసేవ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం



నాగేశ్వరరావుకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న ప్రజాసేవ చారిటబుల్ ట్రస్టు సభ్యులు

కాట్రేనికోన: కష్ట కాలంలో ఉన్న అభాగ్యులకు యువత అండగా నిలుస్తూ ప్రజాసేవ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని స్థానికులు అభినంధిస్తున్నారు. గచ్చకాయలపోరకు చెందిన యువకులు సుమారు 20 మంది సభ్యులుగా ప్రజా సేవ చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. ట్రస్టుకు ఇతర ఆర్థిక వనరులు లేకపోయినా సభ్యులు ఒక్కో నెలకు రూ.500 చొప్పున పొదుపు చేసి అభాగ్యులకు అందజేస్తున్నారు. అల్లవరం మండలం గుండిపూడి గ్రామానికి చెందిన వైదాడి నాగేశ్వరరావు 35 రోడ్డు ప్రమాదంలో మెదడుకు గాయం కావడంతో ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసిన అనంతరం ఇంటి వద్దనే ఉన్నాడు. చేపలు వేటపై జీవించే నాగేశ్వరరావు ఇంటికి పరిమితం కావడంతో జీవనోపాధిని కోల్పోయారు. ఆయన భార్య, ఐదేళ్ల లోపు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాగేశ్వరరావు ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న ట్రస్టు సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సహాయంను అందచేసి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. యువత చేస్తున్న సామాజిక సేవను స్థానికులు అభినందించారు.

భక్తుడి నిజాయితీ



గొలుసు అందజేస్తున్న ఆలయాధికారులు

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వర స్వామి వారి ఆలయంలో దొరికిన బంగారు గొలుసుని ఒక భక్తుడు దేవస్థానం సిబ్బందికి అప్పగించి తన నిజాయతీని చాటుకున్నారు. పశువుల్లంక గ్రామానికి చెందిన సలాది బుజ్జికి శుక్రవారం రాత్రి ఆలయంలో కల్యాణ సమయంలో సుమారు కాసు బంగారం రూ.50 వేలు విలువ చేసే గొలుసు దొరికింది. దానిని నిజాయితీగా ఆలయ సిబ్బందికి అప్పగించారు. ఈ విషయాన్ని కల్యాణ భక్తులకు సమాచారం అందించి భక్తులను అప్రమత్తం చేశారు. బంగారం గొలుసు కాకినాడకు చెందిన భక్తురాలు అనురాధగా గుర్తించారు. పూర్తి వివరాలు తీసుకొని ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జిని ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణతోపాటు భక్తులు అభినందించారు.

జిమ్ కోచ్ కంకిపాటికి 'అనాటోలి' అవార్డు

అమలాపురం టౌన్: స్థానిక హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ కోచ్ డాక్టర్ కంకిపాటి వెంకటేశ్వరావుకు రాయుడు కల్చరల్ అసోసియేషన్ ఆంధ్ర అనాటోలి అవార్డును ప్రదానం చేసింది. జిమ్‌లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కోచ్ కంకిపాటికి అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. డాక్టర్ కంకిపాటి జిమ్‌ను 2008లో ప్రారంభించి ఎందరో యువకులకు జిమ్ ద్వారా శిక్షణ ఇచ్చి శరీర దారుఢ్యంతో ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దారని డాక్టర్ శ్రీరామచంద్రమూర్తి అన్నారు. అలాగే యోగా గురువుగానే కాకుండా జిమ్ కోచ్‌గా డాక్టర్ కంకిపాటి ఎందరో్ని బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ క్రీడల పరంగా రాష్ట్ర, జాతీయ పోటీలకు పంపించి అనేక కీర్తి పతాకాలు సాధించారని మరో అతిథి హైకోర్టు న్యాయవాది ముషిణి రామకృష్ణారావు అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ ప్రొఫెసర్ వి.ధనరాజు, ఫార్మా కంపెనీ అధినేత విష్ణు తదితరులు పాల్గొని కోచ్ డాక్టర్ కంకిపాటిని అభినందించారు. 1డాక్టర్ కంకిపాటి మాట్లాడుతూ తనకు ప్రదానం చేసిన ఆంధ్ర అనాటోలి అవార్డుతో తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు.



కంకిపాటికి అవార్డు ప్రదానం చేసి, సత్కరిస్తున్న రాయుడు కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి

ఆర్టీసీలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవం



ఆర్టీసీలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవం ర్యాలీని ప్రాంభిస్తున్న డీఎం మూర్తి

అమలాపురం రూరల్: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అమలాపురం ఆర్టీసీ డీపోలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవం ర్యాలీ శనివారం నిర్వహించారు. డీఎం చల్లా సత్యనారాయణమూర్తి ఈ ర్యాలీని ప్రారంభించారు. డీఎం మాట్లాడుతూ ప్రజలకు కార్గో సేవలపై అవగాహన పెంచేందుకు డోర్ డెలివరీ సౌకర్యం ఏర్పాటు చేసిందన్నారు. 80 ముఖ్య పట్టణాలో 10 కిలోమీటర్ల పరిధి వరకూ 50 కేజీల బరువు గల పార్సిళ్లకు డోర్ డెలివరీ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గత నెల 20 తేదీ నుంచి జనవరి19వ తేదీ వరకు డోర్ డెలివరీ మాసోత్సవం జరుగుతున్నాయన్నారు. పట్టణంలో బస్టేషన్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏడీఎం మాధవి, ఎంఎప్ దేవి, కేవీకుమార్ పాల్గొన్నారు.

వివేకానందుని భావాలు ఆదర్శంగా తీసుకోవాలి

అమలాపురం టౌన్: స్వామి వివేకానందుని దేశ భక్తి భావాలను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది ముషిణి రామకృష్ణారావు పిలుపునిచ్చారు. స్థానిక వెంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రామకృష్ణారావు మాట్లాడారు. వివేకానంద సేవలను స్ఫూర్తిగా తీసుకుని సేవా రంగంలో తమ వంతు సేవలు అందించిన పలువురిని సత్కరించారు. తొలుత స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన విశిష్ట సేవలను వక్తలు కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.మనోహర్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేవీఆర్ఎన్ నరసింహరావు, ఏవో కరాటం ప్రవీణ్, రాయుడు కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి తదితరులు స్వామి వివేకానంద దేశానికి చేసిన సేవలు, ఆయన ఆదర్శ భావాలను వివరించారు.



స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

విద్యార్థులకు దంత పరీక్షలు

యానాం: విద్యార్థుల దంత సంరక్షణలో భాగంగా శనివారం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ డెంటల్ కేర్ ఆసుపత్రి వైద్యులు ఎం దుర్గాప్రవీణ్ , చంద్రకీర్తి, వి రేష్మా 225 మందికి పరీక్షలు చేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రధానోపాధ్యాయులు కమిడి ప్రభాకరరావు, చింతా రామచంద్రరావు పాల్గొన్నారు.

తప్పల తడకగా ఎస్సీ కులగణన

ఐ.పోలవరం: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎస్సీ కులాలకు సంబంధించి ఎస్సీ కుల గణన డేటా తప్పులు తడక అని, ఇది సరైన పద్ధతిలో జరగలేదని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు తహసీల్దార్ సీహెచ్ విజయశ్రీ దళిత సంఘాల నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. రెండు రోజుల మాత్రమే కాల పరిమితి విధించి తప్పులు సవరించమనడం అన్యాయమన్నారు. కొంత మంది మాలల నుంచి బీసీ–సీగాను, ఆది ఆంధ్రులుగాను, మాదిగ కులం గాను, రెల్లి కులంగా చూపించారని వారు ఆరోపించారు.

రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల

ఐ.పోలవరం: మండల పరిధిలో మురమళ్ళ, గుత్తినదీవి, ఎదుర్లంక, కొమరగిరి గ్రామాలలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.89.39 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) శనివారం ప్రారంభించారు. తరువాత గ్రామంలోనూ, ఎదుర్లంకలో గోశాలలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



గోదాదేవి అలంకరణ రమ్యశ్రీ



చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్‌లో గంగిరెద్దులు, హరిదాసులతో కళాశాల యాజమాన్యం

కాట్రేనికోన: చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ అటానమస్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నాంటాయి. కాకినాడ జేఎన్‌టీయూకే డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ప్లానింగ్ బి.బాలకృష్ణ సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఆయన భోగి మంటలను వెలిగించారు. రంగు రంగుల రంగ వల్లుకలను వేశారు. కళాశాలలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆటల పోటీలు, వంటల పోటీల్లో విజేతలకు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డీవీఎస్ఎన్ వర్మ, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్ కుమార్, పాలకవర్గ సభ్యులు సందీప్, విద్యాశాఖాధికారి ఎస్.విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

పైడా కళాశాలలో ..

తాళ్లరేవు: సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, వాటిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పటవల పైడా విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పైడా క్రాంతి–2025 పేరిట నిర్వహించిన ఈ సంబరాలను మంత్రి ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశబుూరు. కళాశాల జాయింట్ సెక్రటరీ నిత్యాశ్రీరామ్, డీన్ వీరభద్రరావు, డిప్యూటీ డైరెక్టర్ కె.రవీంద్రరెడ్డి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సంధ్య గురుకులంలో ..

ముమ్మిడివరం: నగర పంచాయతీ శివారు చింతల మెరకలో సంధ్యగురుకులంలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గురుకులం శిక్షకులు మట్టపర్తి సిరి, మీనా కుమారిల ఆధ్వర్యంలో చిన్నారులు సంప్రాదాయ దుస్తులతో అలరించారు. భోగి మంటలు, బొమ్మల కొలువు, ప్రభల ఉత్సవం, పిండి వంటలు, ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి గోదాదేవికి పూజలు చేశారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సంధ్య గురుకులం జిల్లా పర్యవేక్షకులు లక్ష్మీనారాయణ, శిక్షణ కోఆర్డినేటర్ మహి, కౌన్సిలర్ రెడ్డి హేమ సుందరి, రెడ్డి శివన్నారాయణ, గ్రామ పెద్దలు మట్టపర్తి సత్యనారాయణ, గుబ్బల శంకర దాసు, మట్టపర్తి శ్రీనివాస్, నాగరమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బీవీసీలో..

అల్లవరం: ఓడలరేవులోని బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని బోగిమంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ప్రభలు ఏర్పాటు చేసి కళాశాలలో ఉరేగింపు నిర్వహించారు. అనంతరం పిండి వంటలు తయారు చేసి విభాగాలు వారీగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీవీసీ అధినేత బోనం కనకయ్య, చైర్మన్ కృష్ణ సతీష్, ప్రిన్సిపాల్ మహేశ్వరరెడ్డి, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్‌కోర్టులో..

యానాం: స్థానిక సబ్‌కోర్టులో శనివారం జడ్జి రాజా మోహన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో భోగిమంటను వేశారు. అదేవిధంగా పలువురు న్యాయవాదులు తెలుగు సంస్కృతిని తెలియ జెప్పేవిధంగా దుస్తులు ధరించి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్‌ప్రాసిక్యూటర్ సలాది దుర్గా శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

అమలాపురం టౌన్: స్థానిక సూర్య బలిజ సంఘం ఆధ్వర్యంలో స్థానిక చంద్రబాబు ఆరోగ్య ఉద్యాన వనంలో శనివారం జరిగిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగ వల్లులను తీర్చిదిద్దారు. సంఘం అధ్యక్షుడు భాస్కర్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. పోటీలకు దాదాపు వంద మంది మహిళల హాజరై ముత్యాల ముగ్గులను వేశారు. విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మెట్ల రమణబాబు బహుమతులు ప్రదానం చేశారు. సంఘ ప్రతినిధులు భాస్కర్ల రవితేజ, యండమూరి శివ కేశవ తదితరులు పోటీలను పర్యవేక్షించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిగా గ్యాస్ స్టౌను మట్టపర్తి ధనలక్ష్మి, ద్వితీయ బహుమతిగా గ్రైండర్‌ను పెమ్మాడి అరుణకుమారి, తృతీయ బహుమతిగా మిక్సీను యండమూరి హేమావతి గెలుచుకున్నారని సూర్య బలిజ సంఘం అధ్యక్షుడు భాస్కర్ల రామకృష్ణ తెలిపారు.



పైడా సంక్రాంతి సంబరాల్లో పందెం కోళ్లతో మంత్రి సుభాష్



చెయ్యేరులో భోగి మంటను వెలిగించి సంబరాలను ప్రారంభించిన జేఎన్‌టీయూకే డైరెక్టర్ ఆఫ్ అకడమిక్ ప్లానింగ్ బాలకృష్ణ



పైడా సంక్రాంతి సంబరాల్లో శక్తి వేషాలు



ఉద్యాన వనంలో అందమైన రంగవల్లులను తీర్చిదిద్దుతున్న మహిళలు

దివ్యాంగ స్కూల్‌లో వేడుకలు

యానాం: స్థానిక రాజీవ్‌బీచ్ పరిధిలోని ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో శనివారం ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలును నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేలా దివ్యాంగ విద్యార్థులు హరిదాసు తదితర వేషధారణలతో వచ్చి అందరిని అలరించారు. అనంతరం మ్యూజికల్ చైర్స్, లెమన్‌స్పూన్ పోటీలతో వివిధ డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గులపోటీలు, రాంప్‌వాక్ తదితర పోటీలను నిర్వహించారు. విజేతతలకు యానాం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సహదేవరాజు, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి అన్నపూర్ణ సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తాతారావు, టీచర్స్ ఎం.సుశీల, మహేశ్వరీ, వీరవేణి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



సబ్‌కోర్టులో సంక్రాంతి సంబరాల్లో జడ్జి రాజామోహన్, న్యాయవాదులు



పైడా కళాశాలలో మాట్లాడుతున్న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



బొమ్మల కొలువు ఏర్పాటు చేసిన విద్యార్థులు



సంక్రాంతి సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా కోనసీమ ప్రభ